విగ్రహ ప్రతిష్ఠాపనలో మండలి చైర్మన్ గుత్తా

పాల్వాయిలో పూజలు చేస్తున్న మండలి చైర్మన్ సుఖేందర్

గుర్రంపోడ్, మార్చి 16 : మండలంలోని పాల్వయి గ్రామంలో శనివారం జరిగిన పద్మావతీ అలివేలుమంగ లక్ష్మీసమేత వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంఎల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, బాలూనాయక్ పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల, నాయకులు కర్నాటి లింగారెడ్డి, గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి, గాలి రవికుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యేలు సామేల్, వీరేశం


శాలిగౌరారం : సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యేలు సామేల్, వీరేశం

శాలిగౌరారం, మార్చి 16 : పేదల వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం అందించే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి, నకిరేకల్ ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం అన్నారు. మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన మేడె అంజమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.28వేల చెక్కును శనివారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు సుధాకర్, సైదులు, జనార్దన్, శ్రీను పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని పన్నాల క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 44 మందికి రూ.17,32,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వీరేశం అందజేశారు. అనంతరం వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్, వాసవీ క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నాయకులు రాఘవరెడ్డి, ఏసుపాదం, వెంకన్న, కొండయ్య పాల్గొన్నారు.

వేగంగా సీఎంఆర్ సేకరణ

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, మార్చి 16 : 2023 – 24 వానకాలానికి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ హైదరాబాద్ నుంచి శనివారం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సీఎంఆర్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023–24 వానకాలంలో సీఎంఆర్ మిగిలిపోయిన 2లక్షలా759 మెట్రిక్ టన్నులను వేగవంతంగా సేకరించి ఎఫ్‌సీఐకి పంపించాలని ఆదేశించారు. ఇందుకుగాను సగటున ప్రతిరోజు 3వేల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. 2022–23 యాసంగి సీఎంఆర్ మిల్లర్లలో సక్సెస్ ఫుల్ బిడ్డర్లకు ధాన్యం ఇవ్వాలన్నారు. 2023–24 యాసంగి ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వల్నరబిలిటీ మ్యాపింగ్ రూపొందించాలి

నల్లగొండ, మార్చి 16 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు తక్షణమే వారికి కేటాయించిన సెక్టార్‌కు సంబంధించిన వల్నరబిలిటీ మ్యాపింగ్‌ను రూపొందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో శనివారం సెక్టోరియల్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. సెక్టోరియల్ అధికారులు వారి సెక్టార్‌కు కేటాయించిన పోలీసు అధికారులతో కలిసి సెక్టార్‌ను సందర్శించి మంగళవారంలోపు వల్నరబిలిటీ మ్యాపింగ్ పంపించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములునాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీఓలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ

కట్టంగూర్, మార్చి 16 : సోమవారం నుంచి జరుగనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎంఈఓ మేక నాగయ్య తెలిపారు. శనివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 140, సాందీపని పాఠశాలలో 180, గీతాంజలి స్కూల్‌లో 115 మంది మొత్తం 435 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

కావలెను
TS RTC కోదాడ మరియు మిర్యాలగూడ డిపోలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఎలక్ట్రీషియన్ మరియు వెల్డర్ కావలెను. అర్హత టెన్త్ క్లాస్ మరియు ఐటిఐ, జీతం+EPF and ESI కలదు. Cell: 7730805327.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

రాజకీయ కక్షతోనే కవిత అరెస్ట్

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చందంపేట (దేవరకొండ), మార్చి 16 : లోక్‌సభ ఎన్నికల సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం దేవరకొండ పట్టణంలోని బస్టాండు ఆవరణలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను వాడుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నదన్నారు. రాస్తారోకోతో వాహనాలు భారీగా నిలిచిపోవడంతో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, నాయకులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, రమావత్ దస్రూనాయక్, ఆంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్, బాలయ్య, జనార్దన్‌రావు, అంజిరెడ్డి, పరమేశ్, రాములు, వెంకటయ్య, రాజు, కృష్ణ, తులసీరాం, శంకర్‌నాయక్, రాఘవాచారి, రమేశ్, యాదగిరి పాల్గొన్నారు.

ఈడీ, సీబీఐని జేబు సంస్థల్లా ఉపయోగిస్తున్న బీజేపీ

- మాజీ ఎమ్మెలే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మార్చి 16 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా ఈడీ, సీబీఐ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్నారని, తమ మాట వినని వారిపై ఈ సంస్థలను ఉసిగొల్పుతున్నారని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ మోదీ మాట వినని కేసీఆర్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు ఆధారాలు లేని లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఇరికించి అరెస్టు చేశారన్నారు. కేసు సుప్రీంకోర్టులో ఉండగానే అరెస్ట్ చేయడం అన్యాయమని మండిపడ్డారు. వంద రోజుల పాలనలోనే కాంగ్రెస్ పట్ల ప్రజలు వ్యతిరేక ధోరణితో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు హాతిరాంనాయక్, బాలాజీనాయక్, వీరకోటిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం

- హాలియాలో నిరసన ర్యాలీ.. ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

హాలియా, మార్చి 16 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అప్రజాస్వామికమని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌కు నిరసనగా శనివారం హాలియాలో మిర్యాలగూడ రోడ్డు నుంచి ప్రధాన సెంటర్ వరకు బైక్‌లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపుతో, పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయించారన్నారు. సుప్రింకోర్టులో కేసు విచారణలో ఉండగా ఈడీ అధికారులు అరెస్ట్ చేయడం అనైతికమని పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను రాజకీయ కక్ష్య సాధింపులకు వాడుకుంటున్నదని విమర్శించారు. కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, సత్యపాల్, నాయకులు వడ్డె సతీశ్‌రెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్, ఉర్లగొండ వెంకటయ్య, బిక్ష్యానాయక్, నరేందర్, హరికృష్ణ, కాశయ్య, రామలింగయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసనగా హాలియాలో బీఆర్ఎస్ నాయకులు బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వర్రా వెంకట్‌రెడ్డి, వడ్డె సతీశ్‌రెడ్డి, రావులపాటి ఎల్లయ్య, బండి రమేశ్, మగ్బుల్, మార్క్, అంజద్‌ఖాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నందికొండలో నిరసన

నందికొండ : ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలో ఇందిరాగాంధీ విగ్రహం చౌరస్తా వద్ద బీఆర్ఎస్ కౌన్సిలర్ రమేశ్‌జీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకుల కొండల్, కృష్ణ, చంద్రమౌళి, శ్రీను, మధు, చాంద్ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, బీఆర్ఎస్ శ్రేణులు

హాలియాలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ నాయకత్వంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

నందికొండ : హిల్‌కాలనీలో నిరసన తెలపుతున్న నాయకులు

ఈసీని అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయం

- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 16 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కావాలనే అరెస్ట్ చేసిందని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. కవిత అరెస్టును నిరసిస్తూ నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల అధిపతి అయిన అదానీకి శ్రీలంకలో ఐదారు వేల కోట్ల కాంట్రాక్టు ఇప్పించినందుకు మోదీని దమ్ముంటే అరెస్టు చేయాలని ఈడీ అధికారులను డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై కవితను అరెస్టు చేశాయని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, కటకం సత్తయ్యగౌడ్, మాలె శరణ్యారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్లు యామ దయాకర్, మారగోని గణేశ్, పీఏసీఎస్ చైర్మెన్లు వంగాల సహదేవరెడ్డి, నాగరత్నం రాజు, కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్, రంజిత్, నాయకులు దేప వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అయితగోని యాదయ్య, వనపర్తి నాగేశ్వర్‌రావు, లొడంగి గోవర్ధన్, వెంకన్న, జనార్దన్‌రావు, గోపి, నాగార్జున, అవినాశ్, స్వరూప, రేణుక, జ్యోతి పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి

నార్కట్‌పల్లి : అమ్మనబోలులో పోషణ పక్షం నిర్వహిస్తున్న అంజలి

నీలగిరి, మార్చి 16 : చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని నల్లగొండ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి అన్నారు. చర్లపల్లి సెక్టార్ పరిధిలోని యాట కన్నారెడ్డి కాలనీ, హనుమాన్‌నగర్, కామేశ్వర్‌రావు కాలనీల ఆధ్వర్యంలో హనుమాన్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సామలు, కొర్రలు, అరికెలు, జొన్న, సజ్జ, రాగి తదితర పోషకాలు కలిగిన ఆహారంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అమె సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు కొంగరి విజయలక్ష్మి, కరంటోత్ సుశీల, పుష్పమ్మ, ఆశ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి

త్రిపురారం : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఫరీదా బేగం అన్నారు. పోషణ పక్షంలో భాగంగా త్రిపురారం, గుడితండా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత నివారణకు ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శైలజ, మంగమ్మ, ఎల్లీశ్వరి, పర్వీన్‌బేగం, పద్మ, సువర్ణ, హుస్సేని, విజిత, అంజమ్మ, వసంత, ఆయాలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కొండమల్లేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు విజయ, కోట్ల శోభ, ఆశ వర్కర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అమ్మనబోలులో పోషణ పక్షం

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి మాట్లాడుతూ తల్లులందరికీ చిరు ధాన్యాలు, ఆకుకూరలు, పాలు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహారం గురించి వివరించారు.

నాసిరకం ఎరువులు విక్రయిస్తే చర్యలు

- డీఏఓ శ్రవణ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

త్రిపురారం, మార్చి 16 : రైతులకు నాసిరకం ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని డీఏఓ శ్రవణ్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని కంపాసాగర్ కేవీకేలో ఫర్టిలైజర్ డీలర్లకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలాలకు అనువైన ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు. కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, రిటైర్డ్ ఏడీఏ కృష్ణయ్య, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, పల్లవి, రాములమ్మ పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ పాస్ ద్వారానే ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని డీఏఓ సూచించారు. స్టాక్, అమ్మినవాటిని తప్పకుండా రికార్డు మెయింటెయిన్ చేయాలన్నారు. రికార్డుకు, ఈ పాస్‌కు తేడా ఉంటే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మిర్యాలగూడ, మార్చి 16 : డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఆయన డివిజన్‌లోని ఆయా శాఖల అధికారులతో తన కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో తాసీల్దార్ హరిబాబు, డీటీ హాజీ జమాల్, సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల సత్వరం పరిష్కారం

నిడమనూరు, మార్చి 16 : కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిడమనూరు కోర్టు జడ్జి స్వప్న అన్నారు. నిడమనూరు కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్‌లో రాజీ, నేరం ఒప్పుకున్న కేసులు 120, పిటీ కేసులు 173, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబంధించి 321 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ సెక్రటరీ వీరయ్య, శ్రీనివాస్, వెంకన్ననాయక్, నాగరాజు, వినోద్, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, మార్చి 16 : పట్టణంలో లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:30 నుంచి 9గంటల వరకు సాగర్ ఎక్స్‌రోడ్డు, చైతన్యపురి కాలనీ, రెడ్డికాలనీ, లూయిస్‌నగర్, గంధంవారిగూడెం, దుప్పలపల్లి రోడ్డు, ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిద్దార్థ కాలనీ, అబ్బాసియాకాలనీ, సాయినగర్ తదితర ప్రాంతాల్లో కరెంట సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

మండలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు : ఎంపీపీ రేఖ

కొండమల్లేపల్లి, మార్చి 16 : మండలంలోని వివిధ గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ దూదిపాల రేఖ అన్నారు. మండలంలోని గుమ్మడవెల్లిలో మూడు బోర్లు వేయించి మోటార్లు బిగించి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, నాయకులు సైదులు, జగన్‌నాయక్, శంకర్‌నాయక్, సురేశ్, యాదయ్య, శ్రీను, మంగ్యానాయక్, మల్లేశ్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శేఖర్

కేతేపల్లి, మార్చి 16 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, అర్హులందరికీ అందేలా చూడాలని అన్నారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ బి.శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

సోమయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, మార్చి 16 : మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భూపతి సైదులు తండ్రి సోమయ్య ఇటీవల మృతి చెందాడు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శనివారం సైదులును పరామర్శించి ఓదార్చారు. సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, నాయకులు శ్రీనివాస్, సర్వయ్య, ఉపేందర్‌గౌడ్, సత్యనారాయణ, దావీద్, సంపత్, శ్రీనివాస్ ఉన్నారు.

ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 16 : సన్న రకం ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్న రకం ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలని, మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లుగా కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యానికి మంచి ధర వచ్చేలా అధికారులు, మంత్రులు చొరవ చూపాలని కోరారు. ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని, మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు పాల్గొన్నారు